www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -269 శనివారం 14 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# జైలు బెయిలు



## అల్లు అర్జున్ అరెస్టు పై హైడ్రామా

- ఉదయాన్నే అరెస్ట్ 2 గంటలపాటువిచారణ
- తరువాత నాంపల్లి కోర్టుకు 14 రోజుల రిమాండ్
- మరోవైపు హైకోర్టులో క్వాష్ పిటిషన్
- సుదీర్ఘ వాదనలు.. ఉత్కంఠ కేసులోనిసెక్షన్లపై అభ్యంతరం
- నటుడైతే సినిమాచూడకూడదా?
- తొక్కిసలాటకు ఆయనొక్కడేబాధ్యుడా?
- మహిళ మృతి బాధాకరమే అరెస్టు తీరు అభ్యంతరకరం
- హైకోర్టు కీలకవ్యాఖ్యలు
- 4 వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు
- ఆన్లైన్లో రాత్రి10.30 గం.లకు అప్లోడ్ అయిన తీర్పు కాపీ

హైదరాబాద్ డిసెంబర్ 13, ప్రజావినికిడి:

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో 14 రోజుల రిమాండ్ విధించింది. తనపై పెట్టిన ఎఫ్ఐఆర్ ను కొట్టివేయాలని కోరుతూ అల్లు అర్జున్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ పై ప్రస్తుతం హైకోర్టులో విచారణ జరుగుతోందని... హైకోర్టు నిర్ణయం వెలువడేంత వరకు వేచి చూడాలని కోర్టును బన్నీ తరపు లాయర్లు కోరారు. వారి విన్నపాన్ని తిరస్కరించిన కోర్టు... బన్నీకి రిమాండ్ విధించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ కు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ అల్లు అర్జున్ వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఆ కేసులను కొట్టి వేసేందుకు నిరాకరించింది. అయితే తమ క్లయింట్ కు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అర్జున్ న్యాయవాదులు కోరారు.. దీనిపై స్పందించిన హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ను మంజూరు చేసింది..అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట దక్కింది. నాలుగు వారాల వెసులు బాటుతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. మిగతాది 2లో...

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి



- పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి
- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- నిర్మలా సీతారామన్ ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

2లో.

# పాలకుల అభద్రతకు ఇది పరాకాష్ట

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

చట్టం అల్లు అర్జున్‌తో పాటు రేవంత్

విషయంలోనూ సమానంగా ఉండాలి

: హరీష్ రావు



2లో.

# అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం..

- తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని నిరూపితమైంది
- అల్లు అర్జున్ అరెస్ట్‌పై కిషన్ రెడ్డి వ్యాఖ్య
- అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం.. అసమంజసమన్న కిషన్ రెడ్డి
- శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలన్న కిషన్ రెడ్డి
- వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్న కేంద్రమంత్రి



2లో.

## రేపు సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేయనున్న సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ :డిసెంబర్ 13, ప్రజావినికిడి:

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేపట్టనున్నారు. సీఎంతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను శనివారం వ్యక్తిగతంగా సందర్శించి అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేసి పరిస్థితులను అంచనా వేయనున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల హాస్టళ్లలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200శాతం పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది.దీంతో పాటు రాష్ట్రంలోని పాఠశాలల్లో రూ. 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది. హాస్టల్ల పనితీరును నిరంతరం పర్యేవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ కూడా ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో శనివారం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో పర్యటించి పరిస్థితులను స్వయంగా సమీక్షించనుంది.

# రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు

రైతులకు ఆర్బీఐ శుభవార్త

రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షల పరిమితిని పెంపు

ఉత్తర్వులు జారీచేసిన ఆర్బీఐ



న్యూఢిల్లీ,డిసెంబర్ 13, ప్రజావినికిడి:

రైతులకు ఆర్బీఐ శుభవార్త తెలిపింది. వ్యవసాయ అవసరాలకు, పంటల సాగుకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు ఇవ్వాల్సిన గరిష్ఠ రుణ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే నెల ఒకటిలోగా ఈ ఆదేశాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమల్లోకి తీసుకురావాలని ఆదేశించింది. రుణ పరిమితి పెంచినట్లు రైతులందరికీ తెలిసేలా అన్ని మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపింది.వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేవారికి కూడా ఈ పెంపుదల వర్తిస్తుందని పేర్కొంది. పంటల సాగుకు రైతులు పెడుతున్న వ్యయం, ద్రవ్యోల్బణం పెరుగుదలను పరిశీలిస్తూ ఆర్బీఐ ఈ పరిమితిని పెంచుతూ వస్తోంది. మిగతా 2లో..

# ప్రాణాలు పోయినా కేసు పెట్టొద్దా?



2లో.

సంధ్య థియేటర్‌కు

అల్లు అర్జున్ వెళ్లడం వల్లే తొక్కిసలాట

వాహనం పైకెక్కి అభివాదం చేయడం

వల్లనే తోపులాట

ఈ ఘటనలో జరిగిన మహిళ

మరణానికి ఎవరు బాధ్యులు?

అల్లు అర్జున్ మామ

చిరంజీవి కాంగ్రెస్ నేత ఆయనకు పిల్లనిచ్చిన

చంద్రశేఖర్ రెడ్డి నాకు బంధువు చట్టం

తన పనితను చేసుకుపోతుంది సినిమా కోసం

పైసలు పెట్టారు.. సంపాదించారు వాళ్లు దేశం

కోసంఏమైనా చేశారా?

ఓ ఇంటర్వూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

**కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం**



హైదరాబాద్,డిసెంబర్ 13, ప్రజావినికిడి:

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు మిగతా 2లో..

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

న్యూఢిల్లీ,డిసెంబర్ 13, ప్రజావినికిడి:

తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో



ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ %-% కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# పాలకుల అభద్రతకు ఇది పరాకాష్ట: కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్ 13, ప్రజావినికిడి:

%జాతీయ అవార్డు గెలుచుకున్న స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ పాలకుల అభద్రతకు పరాకాష్ఠ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. హీరో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడాన్ని కెటిఆర్ ఎక్స్ వేదికగా ఖండించారు. తొక్కిసలాట బాధితుల పట్ల తనకు పూర్తిగా సానుభూతి ఉందని% కానీ ఆ ఘటనలో వాస్తవంగా విఫలమయింది ఎవరు..? అని ప్రశ్నించారు. అల్లు అర్జున్‌కు నేరుగా ఎలాంటి సంబంధం లేని కేసులో%ా% ఆయనను ఒక సాధారణ నేరస్తుడిగా చూడటం సరికాదని అన్నారు. సంబంధం లేని అంశంలో అల్లు అర్జున్ అరెస్ట్ చేయడం న్యాయమైతే ..హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి మరణానికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైన కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.చట్టం అల్లు అర్జున్‌తో పాటు రేవంత్ విషయంలోనూ సమానంగా ఉండాలి :

హరీష్ రావు

జాతీయ ఉత్తమ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు ఖండించారు. ఈ మేరకు హరీష్ రావు ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..?.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు..? అని నిలదీశారు. సినిమా కోసం వెళ్లి తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, కానీ దీనికి అసలు కారకులు రాష్ట్ర పాలకులేనని ఆరోపించారు. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సిఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ని ఎందుకు అరెస్టులు చేయరు..? అని ప్రశ్నించారు.

రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయరు..? అని అడిగారు. అరెస్ట్ చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలని అన్నారు. ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్ట్ చేయాలి..? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు%ా% దీనికి ఎవరిని అరెస్ట్ చేయాలి..? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు%ా% దీనికి ఎవరిని అరెస్ట్ చేయాలి..? అని ప్రశ్నించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలలి.. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని అని హరీష్ రావు ట్వీట్ చేశారు.

# అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం..

**(మొదటి పేజి తరువాయి)**

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ రాష్ట్రంలో సినీ తారలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా మరోసారి నిరూపితమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని, అసమంజసమైనదని విమర్శించారు.సంధ్య థియేటర్ ప్రీమియర్ షోకు సంబంధించి నిర్వాహకులు ముందుగానే అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని, కాబట్టి ఈ అరెస్ట్ ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందన్నారు. శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలని, కానీ దానిని పక్కన పెట్టి ఒకరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు.అల్లు అర్జున్ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని సినీ నటులను టార్గెట్ చేస్తున్నారనడానికి ఈ అరెస్ట్ నిదర్శనమన్నారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈ మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా, 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, హైకోర్టులో అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ వచ్చింది. ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించిన తర్వాత బెయిల్ వచ్చింది.

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

(మొదటి పేజి తరువాయి)అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

# జైలు బెయిలు

(మొదటి పేజి తరువాయి) ఈ కేసులో పెట్టిన సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవని హైకోర్టు తెలిపింది. యాక్టర్ అయినంత మాత్రాన సామాన్య పౌరుడికి వర్తించే మినహాయింపులను నిరాకరించలేమని పేర్కొంది. అల్లు అర్జున్‌కు కూడా జీవించే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. కేవలం నటుడు కాబట్టే 105 (%దీ%), 118 సెక్షన్ల కింద నేరాలను అల్లు అర్జున్‌కు ఆపాదించాలా? అని హైకోర్టు స్పందించింది. రేవతి కుటుంబంపై సానుభూతి ఉందని తెలిపింది. అంత మాత్రాన నేరాన్ని ఒక్కరిపైనే రుద్దలేం అని పేర్కొంది. ఇప్పటికే చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అల్లు అర్జున్ నుంచి రూ.50 వేలు వ్యక్తిగత బాండ్ తీసుకుని తక్షణం విడుదల చేయాలని ఆ జైలు సూపరింటెండెంట్ ను హైకోర్టు ఆదేశించింది.

# జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

## నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ ప్రకటన

న్యూఢిల్లీ,డిసెంబర్ 13, ప్రజావినికిడి:




దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. వచ్చే ఏడాది జూన్ 15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు హాజరుకావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడుతున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష నేడు జరగనుంది. ఇప్పటికే ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి సీబీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌సైట్‌లో అడ్మిట్‌కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీట్ పరీక్షను ఓఎమ్మార్ ఆధారితంగా నిర్వహించనున్నారు. కాగా సీటెట్ పరీక్ష ప్రతి యేట రెండుసార్లు జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. రెండో పేపర్? ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్?స్కోర్‌కు లైఫ్?లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలకు తప్పనిసరి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది మంది సీటెట్ పరీక్షకు హాజరవుతుంటారు.

......

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం

హైదరాబాద్,డిసెంబర్ 13, ప్రజావినికిడి: తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

# రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు

(మొదటి పేజి తరువాయి)

2004లో ఈ రుణం పరిమితి కేవలం రూ.10వేలే ఉంది. 20ఏళ్ల వ్యవధిలో రైతులకు పంట సాగు ఖర్చులు 20 రేట్లు పెరిగినట్లు అర్థమవుతుందని సీనియర్ బ్యాంకు ఉన్నాతాధికారి ఒకరు ఈటీవీ భారత్‌కు తెలిపారు.సాధారణంగా భూ యజమానులు పంట సాగుచేసినా సాగుచేయకున్నా బ్యాంకుల నుంచి పంటరుణం తీసుకుంటున్నారన్నారు. ఇందుకు ఎలాంటి పూచీకత్తును బ్యాంకులు తీసుకోవద్దని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయినప్పటికీ కొన్ని బ్యాంకులు పాస్? పుస్తకాలను పూచీకత్తు కింద పెట్టుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 30శాతానికి పైగా భూములను యజమానులు కౌలుకు ఇస్తున్నారు. కౌలుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఉండవనే కారణంగా బ్యాంకులు వారికి పంటరుణాలు ఇవ్వడం లేదు. కౌలు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పూచీకత్తు అడగకుండానే పంటల సాగుకు రుణం ఇవ్వాలని ఆర్బీఐ ఎప్పటికప్పుడు ఇలా ఆదేశాలిస్తున్న చాలా బ్యాంకులు ఈ విషయాన్ని అమలు చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తాకట్టు లేకుండా కౌలు రైతులకు పంటరుణాలు అందక, ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఆర్థికభారంతో నలిగిపోతున్నారని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఈటీవీ భారత్‌తో అన్నారు. వారికి కూడా పూచీకత్తు లేకుండా పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకులను కోరినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మాదిరిగా ఎంతమందికి రుణాలు ఇచ్చారని కమిషన్‌కు వివరాలు అందజేయాలని బ్యాంకులను కోరినట్లు వివరించారు. భూమి ఉన్నా లేకున్నా వ్యవసాయ సంబంధ వ్యాపారం చేయాలి అనుకుంటే లేదా అగ్రి క్లినిక్ ఏర్పాటు చేయదలుచుకుంటే తాకట్టు లేకుండా రూ.5లక్షల వరకూ లోన్ ఇవ్వాలని 2004 మే 18న రిజర్వ్? బ్యాంకు ఆదేశాలిచ్చింది. అగ్రి క్లినిక్ అంటే పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలను రైతులకు ఇవ్వడమేకాకుండా వ్యవసాయనికి అవసరమైన అధునాతన సామగ్రిని విక్రయించడానికి నిరుద్యోగులు ఏర్పాటు చేసుకునే వ్యవసాయ సేవా సంస్థ. ఇలాంటి సేవా సంస్థలు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నాయి. నిరుద్యోగులు అటు రైతులకు సేవలందిస్తూ ఇటు స్వయం ఉపాధి పొందుతున్నారు. తెలంగాణలో బ్యాంకులు పూచీకత్తు లేకుండా ఈ రుణాలను ఇవ్వకపోవడం వల్ల వీటిని ఏర్పాటు చేయడం నిరుద్యోగులకు సాధ్యపడటం లేదని అధికారులు తెలిపారు.

# ప్రాణాలు పోయినా కేసు పెట్టొద్దా?

**తను చేసుకుపోతుంది సినిమా కోసం పైసలు పెట్టారు..**
**సంపాదించారు వాళ్లు దేశం కోసం**
**ఏమైనా చేశారా?**
**ఓ ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్ 13, ప్రజావినికిడి:

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు వెనుక ఎలాంటి కక్ష సాధింపు లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు, అల్లు అర్జున్ మామా చంద్రశేఖర్‌రెడ్డి తమ బంధువు మాత్రమే కాకుండా ఆయన తమ పార్టీ నాయకుడని సీఎం గుర్తు చేశారు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కూడా కాంగ్రెస్ పార్టీ నాయకుడే అన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, బంధువు అయినంత మాత్రాన చట్టానికి అతీతులు కాదని సీఎం సమర్థించుకున్నారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని అల్లు అర్జున్ అరెస్టు పై శుక్రవారం ఉదయం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం స్పందించిన విషయం తెలిసిందే. సాయంత్రం అక్కడే జరిగిన ఆజ్ తక్ ఛానల్ కార్యక్రమంలో కూడా ఆయన మరోసారి స్పందించారు. పుష్ప సినిమా ప్రీవ్యూ నిర్వహించిన థియేటర్‌కు అల్లు అర్జున్ వెళ్లడం వల్లనే అక్కడ తొక్కిసలాట జరిగిందని, అతని వల్ల ఒక మహిళ చనిపోయిందని, ఆమె 9 ఏండ్ల కుమారుడు 14 రోజుల నుంచి ఆస్పత్రిలో కోమా లో చావు బతుకల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.



థియేటర్‌కు వచ్చి సినిమా చూసి వెళ్లి ఉంటే అల్లు అర్జున్‌ది తప్పేమి ఉండేది కాదని,అలా కాకుండా థియేటర్ బయట తన వాహనం పైకి ఎక్కి జనానికి అభివాదం చేయడం వల్లనే అక్కడ తోపులాటకు దారితీసిందని సీఎం పేర్కొన్నారు. అందుకు ఎవరు బాధ్యత వహిస్తారు? ఆయన సినిమా చూడాలనుకుంటే స్టూడియోలో స్పెషల్ షో వేసుకుని చూడొచ్చు. ఇంట్లో కూర్చొని కూడా చూడొచ్చు. అలా కాకుండా ప్రేక్షకులు, అభిమానులతో కలిసి చూడాలనుకుంటే, ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేదంటే, మేనేజ్‌మెంట్‌కు సమాచారం ఇస్తే, వాళ్లు ఏర్పాట్లు చూసుకుంటారు. అలా కాకుండా సడెన్‌గా వచ్చేస్తే, ఉన్న కొద్దిమంది సిబ్బందితో వాళ్లు ఎలా సిద్ధం కాగలరని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఘటనపై ఒకవేళ తాము కేసు పెట్టకపోయి ఉంటే, సినిమా యాక్టర్‌కు ఒక న్యాయం సామాన్యుడికి ఒక న్యాయమా? అని అడుగరా? సీఎం ప్రశ్నించారు. సినీ నటులను అరెస్టు చేయడం ఈ దేశంలో ఇదే తొలిసారి కాదని, గతంలో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ అరెస్టు కాలేదా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు వివాదంపై కూడా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. తాము ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం సగటు సామాన్యుడి తల్లి రూపంలో ఉందన్నారు. గతంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం రాజులు, రాణుల పోలికలతో ఉందన్నారు. తాము అలా కాకుండా సగటు వ్యక్తి తల్లి రూపంలో ఉందన్నారు. తాను ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, మా తల్లిని చూస్తే ఎలా ఉంటుందో ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే అలాగే ఉందని సీఎం అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలో చేయి, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుగా ఉందన్న విమర్శపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ, భారత మాత, గౌతమ బుద్ధుడు, శిరిడి సాయిబాబా ఫోటోలలో కూడా చేయి ఉంటుందని గుర్తు చేశారు. తమ తెలంగాణ తల్లి విగ్రహంలో చూపించే హస్తాన్ని తల్లి ఆశీర్వాదంగా భావించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 14 డిసెంబర్ 2024

# మ్యూజిక్ సిస్టమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
యువత స్వయం ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి.సుదీర్ రెడ్డి
ఈ రోజు హయత్ నగర్ డివిజన్ ఇన్ఫర్మేషన్ కాలనీ నందు నివాసం ఉండే సందీప్ రెడ్డి కొనుగోలు చేసిన డి.జె.మ్యూజిక్ సిస్టంను ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ప్రారంభించారు.

# లష్కర్ గూడ గ్రామంలో అంగరంగ వైభవంగా

## మునుకుంట్ల శ్రీధర్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో

## శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ





ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):
అబ్దుల్లాపూర్మెట్ మండలం లోని లష్కర్ గూడ గ్రామంలో మునుకుంట్ల శ్రీధర్ గౌడ్ గురు స్వామి ఆద్వర్యంలో 18 మెట్టు మహా పడిపూజ మహొూత్సవంను శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రోడ్డు రవాణా భవనాల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటి వైస్ చైర్మన్ హరిత ధనరాజ్ గౌడ్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కరాచారి, మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్,మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం సీనియర్ నాయకులు క్షేమం మల్లేష్,గురు స్వాములైన గుజ్జుల జనార్ధన్ గురుస్వామి ఆశీస్సులతో కళ్లెం శంకర్ రెడ్డి ప్రధాన గురుస్వామి నేత్రుత్వంలో గురుస్వామి,సిద్ధగౌని నాగేష్ గౌడ్,బ్రహ్మశ్రీ వై రాజన్ నంబూద్రి మలయాళ తాంత్రిక పూజారి పర్యవేక్షణలో అనంతరం మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండి సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరారు. శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ,18వ మహా పడిపూజ మహత్యం ఎంత ఘనంగా జరిగినందుకు అయ్యప్ప ఆశీస్సులతో గురుస్వామి ఆశీస్సులతో ఘనంగా నిర్వహించాముని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్ గౌడ్ గురు స్వామి పల్లె నరసింహ గౌడ్ గురు స్వామి దాచేపల్లి కృష్ణ గురుస్వామి భజన మండలి గాన కోకిల పెద్దపులి ఈశ్వర్, అన్నదాన ప్రభువు మునుకుంట్ల గిరీష్ గౌడ్ హంస దంపతులు,అయ్యప్ప మాలదారులు,కన్నె స్వాములు,కత్తి సాములు ఘంటసాములు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు,స్థానిక గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సన్మానించిన దమ్మని శ్రవణ్ కుమార్...డా.అవిజే జేమ్స్..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనా విజయోత్సవాల మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా 9 రోజుల నిర్వహించిన సంబరాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆధ్వర్యంలో కార్యక్రమాలు విజయవంతంగా జరిగినందున శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి శాల్వాతో సత్కరించిన డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్ ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా.అవిజె జేమ్స్. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రంగయ్య,ఇన్నారెడ్డి, సత్యనారాయణ,రవి, నర్సింహులు.మట్ట, గోపినాథ్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డెత్ సర్టిఫికెట్ తో ఇట్టి స్థలం కాజేయాలని యత్నం..

## బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్లు చిత్రీకరణ..

## హైదరాబాద్ కు చెందిన ముఠాను అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు..

## సబ్ రిజిస్టర్ పాత్ర పై విచారణ..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్లు చిత్రీకరించి తప్పుడు పత్రాలతో ఇంటి స్థలాన్ని కాజేయాలని ప్రయత్నించిన ముఠాలోని ఇద్దరు వ్యక్తులను షాద్ నగర్ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. షాద్ నగర్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదురాలు బీహార్ రాష్ట్రానికి చెందిన కిరణ్ తివారి, తన భర్త అయిన దీపక్ తివారి అలాగే కొడుకులతో కలిసి షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ నివాసం ఉంటూ ఫ్యాక్టరీలో పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని, 2013 వ సంవత్సరంలో కమ్మదనం గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 115, 117,118 లో బిల్డింగ్ బ్లాక్ ప్రాజెక్టు ఇండియా లిమిటెడ్ వెంచర్ నందు 133 గజాలు గల ప్లాట్ నెంబర్ 1297 కొనుక్కున్నట్లు తెలిపారు. అట్టి ప్లాట్ ను హైదరాబాద్ కు చెందిన గోపాల్ గోపేశ్వర్ అని ఇద్దరు వ్యక్తులు ఖరీదు దారు కిరణ్ తివారి చనిపోయినట్లు తప్పుడు డెత్ సర్టిఫికెట్ సృష్టించి, కిరణ్ తివారి భర్త దీపక్ తివారి ఆస్తులకు వారసుడని,తప్పుడు లీగల్ హెయిర్ సర్టిఫికెట్ సృష్టించి, ఆన్లైన్లో లింక్ డాక్యుమెంట్ మిస్ అయినట్లు మీ సేవలో అప్లై చేసుకున్న రిసిప్ట్ తీసుకొని,ఆ రిసిప్ట్ సహాయంతో అశోక్ టిల్లు అని వ్యక్తిని కిరణ్ తివారి భర్త ఆయన దీపక్ తివారికి మారు మనిషిగా పెట్టి ఈ కేసులో మొదటి నిందితుడైన గోపాల్ అనే వ్యక్తి పేరు మీద 2021 సంవత్సరంలో రిజిస్టర్ సేల్ చేయడం జరిగిందని తెలిపారు. అట్టి సెల్ లీడ్ చేసిన డాక్యుమెంట్ రైటర్ విజయ్,సాక్షులు చార్మినార్ యాకుత్పురాకు చెందిన అబ్దుల్ జలీల్, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బోనగిరి పల్లి గ్రామానికి చెందిన లింగాల విజయ్,అదేవిధంగా అప్పటి ఎస్ ఆర్ ఓ సతీష్ పాత్ర పై ఫిర్యాదురాలు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు. వీరి పాత్రలపై విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే నిందితుడైన గోపాల్ తన ముఠాకి చెందిన గోపేశ్వర్ అనే వ్యక్తి పేరు పైకి పై ప్లాటును 2022 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేసినాడని తెలిపారు. ఇలా తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఫిర్యాదురాలు కిరణ్ తివారి యొక్క ఆస్తిని కాల్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసి ఫిర్యాదురాలు షాద్నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 541/2023 గా, 419,420, 467,468, 471 ఐపిసి సెక్షన్ల కింద సెప్టెంబర్ 2023 వ సంవత్సరంలో కేసు నమోదు చేసినట్టుగా, తదుపరి కేసు దర్యాప్తు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉమెన్ సుశీలలు డిసెంబర్ 5 2024 రోజున మొదటి ముద్దాయి గోపాల్ ను అరెస్టు చేసి కస్టడీకి తీసుకొని,మూడవ ముద్దాయి అయిన గోపేశ్వర్ ను డిసెంబర్ 12 2024 రోజున అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగింది అని తెలిపారు. ఈ కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను అభినందించి,వారికి పై అధికారుల ద్వారా తగిన రివార్డులు ఇవ్వడం జరుగుతుందని పోలీసు శాఖ తెలిపింది.

# 60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జిన్నారం కాలనీకి చెందిన లతాకు అందజేసిన

## మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్..



ప్రజావినికిడి,(మెట్టు):
అబ్దుల్లాపూర్ మెట్టు మండలం జిన్నారం కాలనీకి చెందిన లతా కు 60,వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్,ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ తూర్పునూరు ప్రవీణ్ గౌడ్,జంగయ్య పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

## శివ మారుతి గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
కార్తీక మాసంలో 41 రోజులపాటు కఠోర దీక్షతో,అయ్యప్ప స్వామి మాలలు వేసుకుని,మండలం పాటు ప్రతిరోజు ప్రతిక్షణం అయ్యప్ప నామస్మరణలో మునిగి,రోజు కేవలం ఒక్క పూట ఆహారంతో స్వామిని సేవించే అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం చాలా అదృష్టం అని భావిస్తారు. అలాంటి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం రోజు శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని అయ్యప్ప స్వామి భక్త సమాజం సాదరంగా ఆహ్వానించి,స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కౌన్సిలర్లు యుగేందర్, నందిష్, శ్రీనివాస్ గౌడ్, పిల్లి శేఖర్,మాధురి నందకిషోర్, వెంకట్రాంరెడ్డి ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎజాజ్.అడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ మహిళ అధ్యక్షురాలు కుంచపు రమాకు శుభాకాంక్షలు

## తెలిపిన కొలన్ రాజశేఖర్ రెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
అఖిలభారత వడియ రాజుల సంక్షేమ సంఘం తెలంగాణ స్టేట్ మహిళా అధ్యక్షురాలుగా నిజాంపేట్ మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా నియమితులైన సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి శాల్వాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసారు.

# హైదరాబాద్‌లోనే అత్యధికంగా కారు ప్రమాదాలు

## మెట్రో నగరాల్లో అత్యధికంగా ప్రమాదాలు

## వాహన బీమా సంస్థ ఆకో యాక్సిడెంట్ ఇండెక్స్ నివేదికలో వెల్లడి

హైదరాబాద్:డిసెంబర్ 13, ప్రజావినికిడి: దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో గత రెండేళ్లలో హైదరాబాద్? మహానగరంలో అత్యధిక కారు ప్రమాదాలు జరిగినట్లు ప్రముఖ వాహన బీమా సంస్థ ఆకో యాక్సిడెంట్? ఇండెక్స్? -2024 పేరుతో తాజాగా నివేదికను విడుదల చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా దేశ రాజధాని దిల్లీ, పుణె, బెంగళూరు, కోల్?కతా, ముంబయి, చెన్నై, అహ్మదాబాద్? నగరాలున్నాయని నివేదికలో పేర్కొంది. ఆ నివేదికలో ప్రస్తావించిన ప్రధానాంశాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. దేశవ్యాప్తంగా 78 శాతం రోడ్డు ప్రమాదాలు మెట్రో నగరాల్లోనే జరుగుతున్నాయి. 2022లో అత్యధిక కారు ప్రమాదాల్లో దిల్లీ మొదటి స్థానంలో ఉంటే ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంది. దిల్లీలో పోల్చుకుంటే హైదరాబాద్‌లో 46శాతం కార్లు తక్కువ. అయినా గత రెండేళ్లలో హైదరాబాద్‌లోనే ఎక్కువగా ప్రమాదాలు జరిగాయి. హైదరాబాద్‌లో ప్రమాదాలను



ఎక్కువ ఆస్కారమున్న ప్రాంతంగా మియాపూర్ నిలిచింది. దేశవ్యాప్తంగా ఆరో స్థానంలో ఉంది. బెంగళూరులోని బొమ్మనహళ్లి, దిల్లీలోని నోయిడా, పుణెలోని మరుంజి, ముంబయిలోని మిరారోడ్, చెన్నైలోని మెడవక్కం ప్రాంతాలు మొదటి 5స్థానాల్లో ఉన్నాయి. జంతువుల కారణంగా జరిగే గమనిస్తే శునకాలతో 62%, ఆవులతో 29%, బర్రెలతో 4%, కోతులతో 3%, మేకలతో 1% చొప్పున ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా నగర శివార్లలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అతివేగం, నిద్రలేమి, డ్రైవింగ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం ఇందుకు కారణాలుగా తెలుస్తున్నాయి. అలాగే మెట్రో నగరాలు ఎప్పుడు రద్దీగా ఉంటాయి. ఉరుకులు పరుగుల సాగే రోడ్లపై ఎటు నుంచి ఎవరూ వస్తారో తెలియకపోవడం లాంటివి కూడా కారణాలుగా చెప్పుకోవచ్చు. చలికాలం కావడంతో తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంటుంది. దీంతో రోడ్లపై ఏం వస్తున్నాయో లేదో అన్నది దగ్గరకి వస్తే కానీ తెలియదు. ఈ కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువే. అందుకు వాహనాలు నడిపించే వారు తగిన జాగ్రత్తలు పాటించాలని పోలీసులు చెబుతున్నారు. సూర్యోదయం అయ్యాకే రోడ్లపైకి రావాలని సూచిస్తున్నారు. పొగమంచు తగ్గిన తర్వాత ప్రయాణాలు చేయడం శ్రేయస్కరం అని అంటున్నారు.

# పదేళ్లలో రూ.84లక్షల కోట్ల ఆర్థిక తెలంగాణ: శ్రీధర్‌బాబు

హైదరాబాద్ : డిసెంబర్ 13, ప్రజావినికిడి: రానున్న పదేళ్లలో తెలంగాణాను ట్రిలియన్ డాలర్ల (రూ.84 లక్షల కోట్ల) ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. కృత్రిమ మేథ, సెమీ కండక్టర్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ లు చోదక శక్తులుగా ఈ అసాధారణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ ఏఐ కంపెనీ అయిన ఫినోమ్ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో తన మొదటి ఐయామ్‌ఫినోమ్ ఇండియా సదస్సును శుక్రవారం నిర్వహించింది. 500 మంది సీనియర్ హెచ్ ఆర్ నిపుణులు, సిఎక్స్‌ఓలు, సిహెచ్‌ఆర్‌ఓలు, ఆలోచనాపరులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఈ కార్యక్రమం మేధస్సు, ఆటోమేషన్, అనుభవం ద్వారా ప్రతిభావంతులను పొందడం, నిర్వహించడం యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించడంలో ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. కృత్రిమ మేథలో దిగ్గజ సంస్థ 'ఫెనామ్' హైటెక్ సిటీలో శుక్రవారం నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు సందర్భంగా శ్రీధర్ బాబు ప్రసంగించారు.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్తు అవసరాలకు సరిపడా నిపుణులైన మానవ వనరులను అందిస్తామని ఆయన తెలిపారు. ప్రతిభావంతులకు అవకాశాలు కల్పించడం ద్వారా యువతలోని పూర్తి సామర్థ్యాలను వెలికితీయడంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఫెనామ్ లాంటి యూనికార్న్ సంస్థలు సహాయ పడాలని ఆయన ఆకాంక్షించారు. పని ఆకృతిని మార్చిన అత్యాధునిక ఏఐ, ఆటోమేషన్‌పై ఈ సదస్సులో చర్చ జరిగింది.



డిజిటల్ పరివర్తన యుగం లో వేగంగా నియమించుకోవడానికి, మెరుగ్గా అభివృద్ధి చెందడానికి, ఎక్కువ కాలం ఉద్యోగులను నిలబెట్టుకునేందుకు ఫెనామ్ ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్ ఆయా సంస్థలను ఎలా శక్తివంతం చేస్తుందో విశ్లేషించింది. మంత్రి డి.శ్రీధర్ బాబు భారతదేశ శ్రామికశక్తి ల్యాండ్‌స్కేప్‌ను రూపొందించడంలో ఏఐ, ఆటోమేషన్ కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యమన్నారు. ఈ మార్పు ముఖ్యముగా ఏఐ డ్రైవర్లు, సెమీకండక్టర్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై బలమైన దృష్టిని కలిగి ఉంటాయని చెప్పారు.

ఈ వృద్ధికి మద్దతుగా, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వంటి కార్యక్రమాల ద్వారా తాము టాలెంట్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని, వర్క్‌ఫోర్స్ శిక్షణ పొంది భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. భారతదేశ ఆర్థిక ఆశయాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని రూపొందించడంలో ఏఐ ఆధారిత వినూత్నత ప్రధానమైనదన్నారు. హైదరాబాద్‌కు చెందిన యునికార్న్ అయిన ఫెనామ్ వంటి సంస్థలు మరింత అనుసంధానించబడిన కార్యాలయాలను నిర్మించడానికి సంస్థలకు సాధికారత కల్పించడంలో ఫినోమ్ వంటి సంస్థలు కీలకమైనవన్నారు.

వృద్ధిని పెంచేవిగా ఏఐ, ఆటోమేషన్

ఫినోమ్ సీఈఓ, సహ-వ్యవస్థాపకుడు మహే బాయిరెడ్డి మాట్లాడుతూ ఒక బిలియన్ మందికి సరైన పనిని కనుగొనడంలో సహాయపడే ఫినోమ్ లక్ష్యం ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఆర్‌ని మారుస్తుందని, భారతదేశం అంతర్జాతీయ శ్రామికశక్తి వినూత్నతలో ఒక పవర్ హౌస్ అన్నారు. ఐయామ్ ఫినోమ్ ఇండియాతో తాము ఏఐ సామర్థ్యాన్ని మాత్రమే ప్రదర్శించడం లేదని,- ఉత్పాదకతను వెలికి తీయడానికి, అర్థవంతమైన వ్యాపార ఫలితాలను అందించడానికి హెచ్‌ఆర్ నాయకుల కోసం పరివర్తనాత్మక పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తున్నామన్నారు. పని భవిష్యత్తు ఇక్కడ, మేధస్సు, ఆటోమేషన్, అనుభవంతో ఆధారితమని ఆయన అన్నారు.

థాట్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్, ఏఐ, టాలెంట్ మేనేజ్‌మెంట్ కలయికను చాటిచెబుతూ ఫినోమ్ సహ వ్యవస్థాపకుడు, ప్రెసిడెంట్, సీఓఓ హరి బాయిరెడ్డి మాట్లాడుతూ అసాధారణమైన ప్రతిభ అనుభవాలు కేవలం పోటీ ప్రయోజనం కాదని, ఆధునిక వ్యాపారంలో మనుగడ కోసం అవి చాలా అవసరమన్నారు. వినూత్నతలను పెంపొందించడానికి ఫెనామ్ భారతీయ సంస్థలతో భాగస్వామి కావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒలింపియన్ అభినవ్ బింద్రా, ఫెనామ్ అధ్యక్షుడు, సహ వ్యవస్థాపకుడు హరి బైరెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయి కృష్ణ, ఐటీ స్ట్రాటెజిస్ట్ శ్రీకాంత్ లంకా పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచార యత్నం..స్థానికుల దాడిలో నిందితుడు మృతి

నిజామాబాద్ డిసెంబర్ 13, ప్రజావినికిడి: %ఓ మైనర్ బాలికపై అత్యాచార యత్నం జరిగినట్లు తల్లి ఆరోపించడంతో ఆమె కుటుంబ సభ్యులు రెడ్యా నాయక్ (50) అనే వ్యక్తిపై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి నిందితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా, రెంజల్ మండలం, వీరన్న గుట్ట తండాకు చెందిన ఓ బాలిక గురువారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో స్థానికంగా రెడ్యానాయక్ నడుపుతున్న కిరాణా దుకాణంలోకి బిస్కెట్ల కొనుగోలు కోసం వెళ్లింది. బాలిక చాలాసేపటి వరకు ఇంటికి రాకపోవడంతో ఆమె తల్లి దుకాణం వైపు వెళ్ళింది. దుకాణ యజమానిని ఆమె ప్రశ్నించగా, తాను పాప పట్ల అసభ్యంగా ప్రవర్తించలేదని చెప్పినప్పటికీ ఆమె కుటుంబ సభ్యులతోపాటు స్థానికులు కొందరు ఆ వ్యక్తిపై దాడి చేశారు. దాడిలో గాయపడిన రెడ్యానాయక్‌ను 108



అంబులెన్స్‌లో నిజామాబాద్ ప్రభుత్వసుపత్రికి తరలించారు. శుక్రవారం చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందాడు.

బాలికను సైతం వైద్య పరీక్షల కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు ముంబైలో ఉండడంతో అతని తరపున ఎటువంటి ఫిర్యాదు రాకపోవడంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు. దాడి చేసిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు. ఇదిలావుండగా, రెడ్యానాయక్ మృతి చెందడంతో తండాలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. పరిస్థితిని గమనించిన పోలీస్ అధికారులు, పోలీసు యంత్రాంగం ప్రత్యేకమైన బలగాలను తండాలో మోహరించి శాంతి భద్రతలకు భంగం కలుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, పహారా కాస్తున్నారు. ట్రైనీ ఐపిఎస్ అధికారి సాయి కిరణ్ గ్రామాన్ని సందర్శించి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు బోధన్ ఏసిపి శ్రీనివాస్, రూరల్ సిఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్ఐ సాయన్నతో పాటు పలువురు సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.


# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలి..

## -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం రోజు ఫరూక్ నగర్ మండలపరిషత్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు గ్రామ స్థాయిలో పర్యవేక్షించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలనిఅధికారులకు సూచించారు.

# శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

## ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా

## జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు

హైదరాబాద్:డిసెంబర్ 13, ప్రజావినికిడి: నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్?పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. జల్?పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన పిటిషన్ వేశారు. అయితే మోహన్‌బాబు అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.



# ప్రజావాణికి మొత్తం 441 దరఖాస్తులు

## అర్జీలు స్వీకరించిన ప్రత్యేకాధికారి దివ్య

హైదరాబాద్:డిసెంబర్ 13, ప్రజావినికిడి: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 441 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 110, మైనార్టీ సంక్షేమ శాఖ సంబంధించి 76, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 71, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, హోం శాఖ కు సంబంధించి 23, ఇతర శాఖలకు సంబంధించి 104 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

## పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ,డిసెంబర్ 13, ప్రజావినికిడి: ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు.వారు నిర్మించిన ఎర్రకోటను ప్రభుత్వం ఆక్రమించుకుందని పేర్కొన్నారు.

తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# జీవ శ్రీ ఆయుర్వేదిక్ ఆరవ క్లినిక్ ను ప్రారంభించిన మలక్పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల..



**రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి.**

**మలక్పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల**



ప్రజావినికిడి,(మలక్పేట్): తమ వద్దకు వచ్చే రోగులకు వైద్యులు అందుబాటు ధరలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మలక్పేట్ ఎమ్మెల్యే బలాల సూచించారు. గురువారం మలక్పేటలో జీవ శ్రీ ఆయుర్వేదిక్ సంస్థ వారి ఆరవ క్లినిక్ ను ఆయన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కొంటె ఫణిశ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జీవశ్రీ ఆయుర్వేదిక్ సంస్థ వారు పాతబస్తీలో తమ సేవలు అందించటానికి క్లినిక్ ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ఎండి కొంటె ఫణిశ్రీ మాట్లాడుతూ, డాక్టర్ సునీత గ్రేస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ క్లినిక్ లో మహిళలకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఫైల్స్ పిస్టుల తదితర బయటకు చెప్పుకోలేని గుప్త రోగాలకు ప్రత్యేకంగా మెరుగైన చికిత్స అందించబడుతుందని తెలిపారు కార్యక్రమంలో ఓల్డ్ మలక్ పేట్ కార్పొరేటర్ సైఫుద్దీన్ షఫీ,ప్రముఖ ఆయుర్వేదిక వైద్య నిపుణులు డాక్టర్ దత్త కుమార్,డాక్టర్ కల్పన, డాక్టర్ సత్యదీప,డాక్టర్ సుస్మిత,మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రియాంకాగాంధీ తొలి స్పీచ్ ఎక్సలెంట్



లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ చేసిన తొలి ప్రసంగాన్ని ఆమె తల్లి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ మెచ్చుకున్నారు. ఇవాళ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్తున్న సోనియాగాంధీని.. ప్రియాంకాగాంధీ ప్రసంగంపై మీ అభిప్రాయం ఏమిటని మీడియా ప్రశ్నించగా.. ఆమె 'ఎక్సలెంట్' అని స్పందించారు. ఆ తర్వాత తన కారెక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఇటీవల ఎంపీగా గెలిచిన ప్రియాంకాగాంధీ.. ఇవాళ లోక్‌సభలో తొలిసారి ప్రసంగించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ఆమె ఘాటు విమర్శలు చేశారు. దేశ పౌరులకు రక్షణ కవచం లాంటి రాజ్యాంగాన్ని బద్దలు కొట్టేందుకు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని విమర్శించారు. కులగణన విషయంలో ప్రభుత్వ తీరుపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కులగణనపై ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తరచూ మాజీ ప్రధాని నెహ్రూ పేరెత్తడంపై కూడా ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశానికి సంబంధించిన ప్రతి విషయానికి నెహ్రూనే బాధ్యులా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేశ ఐక్యతకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్

**న్యూఢిల్లీ:** రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని కాంగ్రెస్‌ను ఉద్దేశించి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రత్నించిందని విమర్శించారు. భారత రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75వ పడిలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరిగింది. ప్రభుత్వం తరఫున రాజ్‌నాథ్ సింగ్ ఈ చర్చను ప్రారంభించారు. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి నైతిక దిక్సూచి అని, ప్రతి వ్యక్తికి బలమైన గుర్తింపును అందిస్తుందని పేర్కొన్నారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు



"భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళు అయిన సందర్భంగా ఈ సభకు, దేశ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవనానికి సంబంధించిన అన్ని కోణాలను స్పృశిస్తూ జాతి నిర్మాణానికి రాజ్యాంగం మార్గం ఏర్పరిచిందని చెప్పగలను. భారతదేశ సమున్నత విలువలకు అనుగుణంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాణం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని మా ప్రభుత్వం సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కాస్ విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ స్ఫూర్తితో, భారత రాజ్యాంగంలో రాసిన ధర్మానికి అనుగుణంగా పని చేస్తోంది. ప్రగతిశీల, ఇన్‌క్లూజివ్, ట్రాన్స్‌పర్మేటివ్ రాజ్యాంగం మనది. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి కూడా దేశ ప్రధాని కావచ్చు, రాష్ట్రపతి కావచ్చు" అని రాజ్‌నాథ్ తన చర్చలో పేర్కొన్నారు.

పోస్ట్‌కలోనియల్ డెమెక్రసీలు, వారి రాజ్యాంగాలు ఎంతోకాలం మనలేదని, కానీ భరత రాజ్యంగం ఎన్ని సవాళు ఎదురైనా మౌలిక స్ఫూర్తిని కోల్పోకుండా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా కీలక భూమిక పోషిస్తోందని రాజ్‌నాథ్ అన్నారు. రాజ్యాంగ కస్టోడియన్‌గా సుప్రీంకోర్టు పాత్రను అంతా అంగీకరిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ అనే మాట ఇవాళ వినిపిస్తోందని, అది అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎవరు రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నారు, ఎవరు గౌరవించడం లేదనే విషయాన్ని కూడా మనం అవగతం చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్



**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శుక్రవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రాతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. కాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయన్నారు. ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు.

గురువారం దంకారుణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్-దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.

పోలీసుల కథనం ప్రకారం.. దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్ జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ) బలగాలతో పాటు దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లాల సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి చెందారు. కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 217 మంది మావోయిస్టులు మృతిచెందారు.

## అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలా సీతారామన్.. వరుసగా ఆరోసారి చోటు



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో చోటు సాధించారు. ఫోర్బ్స్ ఏటా వ్యాపారం, వినోదం, రాజకీయ, దాతృత్వం తదితర రంగాల నుంచి ప్రభావవంతమైన వ్యక్తుల ర్యాంకింగ్‌లను విడుదల చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ నుంచి మొత్తం ముగ్గురికి చోటు దక్కింది. అందులో నిర్మలమ్మ తొలి స్థానంలో నిలిచారు. ఇక వరుసగా ఆరో సంవత్సరం ఈ జాబితాలో ఆమె చోటు దక్కించుకోవడం విశేషం. శక్తిమంతమైన మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ తొలిసారి 2019లో చోటు దక్కించుకున్నారు. ఆ ఏడాది ఆమెకు 34వ ర్యాంక్ దక్కింది. 2020లో 41వ స్థానం, 2021లో 37వ స్థానం సాధించిన ఆమె 2022లో 36వ స్థానం, 2023లో 32వ స్థానంలోనిలిచారు. ఇప్పుడు 28వ స్థానంలో చోటు దక్కించుకోవడం విశేషం. ఏటా తన స్థానాన్ని మెరుగుపరుచుకుంటూ వస్తున్నారు. ఇక నిర్మలమ్మ తర్వాత ఈ జాబితాలో ప్రముఖ ఐటీ సంస్థల్లో ఒకటైన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్, హెచ్‌సీఎల్ కార్పొరేషన్ సీఈవో అయిన రోష్నీ నాడార్ మల్హోత్రా 81వ స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బయోకాన్ లిమిటెడ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా 82వ స్థానంలో ఉన్నారు.

# ఇది సంవిధాన్...సంఘ్ బుక్ కాదు

**న్యూఢిల్లీ:** దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమని గతం గురించే బీజేపీ మాట్లాడుతుందని, ఆయన జ్ఞాపకాలను చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని, అయినప్పటికీ స్వాతంత్ర్య పోరాటం, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను ఎవరూ చెరిపివేయలేరని లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. గత పదేళ్లలో దేశ ప్రగతి కోసం ఏం చేశారో, ఇప్పుడేం చేస్తున్నారో వాళ్లు మాట్లాడాలని అన్నారు. ఇది సంవిధాన్ అనీ సంఘ్ బుక్ కాదని విమర్శించారు. భారత రాజ్యాంగం 75వ వసంతంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో దీనిపై ప్రత్యేక చర్చలో ప్రియాంక మాట్లాడారు. అదానీ అంశంపై ప్రభుత్వం చర్చించేందుకు భయపడటం వల్లే వ్యూహాత్మకంగా లోక్‌సభను సజావుగా నడవనీయడం లేదని విమర్శించారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కూడా సభకు హాజరయ్యారు.



"సంభాల్ బాధిత కుటుంబాలకు చెందిన కొందరు నన్ను కలుసుకునేందుకు వచ్చారు. వారిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఒకరికి నా కుమారుడి వయస్సు ఉంటుంది. మరొకరికి 17 ఏళ్లు. వాళ్ల తండ్రి ఒక టైలర్. ఆయనకు ఒక డ్రీమ్ ఉంది. తన పిల్లలను బాగా చదివించి ఒకరిని డాక్టర్‌ను, మరొకరిని జీవితంలో స్థిరపడేలా చేయాలని అనుకునేవాడు. ఆయనను పోలీసులు కాల్చిచంపారు. తాను పెరిగి పెద్దయ్యాక తన తండ్రి కోరిక మేరకు డాక్టర్ అవుతానని 17 ఏళ్ల అద్నాన్ చెప్పాడు. అతని మనసులో అలాంటి ఆశలు, కలలకు అవకాశం కల్పించింది భారత రాజ్యాంగమే" అని ప్రియాంక అన్నారు.

కులగణన జరపకుండా కేంద్రం తప్పించుకుంటోందని ప్రియాంక గాంధీ విమర్శించారు. కులగణన ఇప్పటి అవసరమని, విధానాల రూపకల్పనకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోందని విమర్శించారు. భారత రాజ్యాంగ ఒక రక్షాకవచం వంటిందని, పౌరులకు న్యాయం, ఐక్యమత్యం, భావ ప్రకటనా స్వేచ్ఛకు కవచం అని అన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న వాళ్లు చాలా పెద్దమాటలే చెబుతూ, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమనే కవచానికి తూట్లు పొడుస్తోందని తప్పుపట్టారు. ప్రైవీకరణతో రిజర్వేషన్లను బలహీన పరచే ప్రయత్నం చేస్తోందన్నారు.

ఉన్నావో అత్యాచారం, నిరుద్యోగం, వయనాడ్‌లో కొండచరియల వైపరీత్యం, ద్రవ్యోల్బణం వంటి అంశాలను ప్రియాంక తన చర్యలో ప్రస్తావించారు. ఉన్నావోలో అత్యాచార బాధితురాలి ఇంటికి వెళ్లానని, ఆమె తండ్రిని కలిసానని, వారు వ్యవసాయ భూమిని తగులపెట్టారని, సోదరులను కొట్టారని, తమకు న్యాయం జరగాలని ఆయన వాపోయారని సభ దృష్టికి ప్రియాంక తెచ్చారు. భారత రాజ్యాంగం మహిళలకు అధికారం ఇచ్చిందని, కానీ మహిళలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని, తన హక్కుల కోసం వారు మరో పదేళ్లు వేచిచూడాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతులకు భద్రత కల్పించడం లేదని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణానికి ఎలాంటి పరిష్కారం చూపించడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ధనవంతులు ఇంకా ధనవంతులవుతుంటే, పేదవాళ్లు మరింత పేదవాళ్లవుతున్నారని ఆక్షేపించారు. పరోక్షంగా ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల్లోకి వెళ్లేందుకు 'కింగ్'కు ధైర్యం సరిపోవడం లేదన్నారు. గత 15 రోజలుగా తాను పార్లమెంటుకు వస్తున్నానని, అనేక అంశాలు సభలో ప్రస్తావించాల్సి ఉన్నప్పటికీ ప్రధానమంత్రి కేవలం 10 నిమిషాలే సభలో కనిపించారని అన్నారు. చివరగా 'సత్యమేయ జయతే' అంటూ ప్రియాంక తన చర్చను ముగించారు.

## భూమిని ఢీకొట్టబోతున్న ఆస్టరాయిడ్

మన ఇస్రో శాస్త్రవేత్తల హెచ్చరిక

అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్

భవిష్యత్తులో భూమిని ఢీకొట్టే అవకాశం ఉందన్న ఇస్రో శాస్త్రవేత్తలు

ఇస్రోకు చెందిన 'నేత్ర' విభాగం ఆధ్వర్యంలో పరిశోధన



అంతరిక్షంలో తిరుగుతున్న ఒక భారీ ఆస్టరాయిడ్ భూమిని ఢీకొట్టే అవకాశం ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఇస్రో' శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆ ఆస్టరాయిడ్ ఢీకొంటే దారుణమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ ఆస్టరాయిడ్ పై ఇస్రో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తాజాగా వెల్లడించారు.

**మరో ఐదేళ్లలో ఢీకొనే చాన్స్...**

అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్ భవిష్యత్తులో భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. సుమారు 450 మీటర్ల పొడవు, 170 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఆస్టరాయిడ్... 2029 ఏప్రిల్ 13న భూమికి అత్యంత దగ్గరగా అంటే.. కేవలం 32 వేల కిలోమీటర్ల సమీపం నుంచి దూసుకువెళుతుందని తేల్చారు. అంటే భూమి చుట్టూ స్థిర కక్ష్యలో తిరిగే కమ్యూనికేషన్ శాటిలైట్ల కంటే కూడా ఇది దగ్గరగా వస్తుండడం గమనార్హం.

**'నేత్ర' ఆధ్వర్యంలో పరిశోధన**

అపోఫిస్ మన యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్య కంటే పెద్దదని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అపోఫిస్ భూమిని ఢీకొట్టే పరిస్థితి, దాని గమనం, ఇతర అంశాలపై ఇస్రోలోని 'నేత్ర (నెట్ వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్ అండ్ అనాలసిస్)' విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో నాసాకు చెందిన ఒసిరిస్ ఆర్ఈఎక్స్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రామ్సెస్ విభాగాలతో ఆస్టరాయిడ్లపై పరిశోధనలో కలసి ముందుకువెళుతున్నట్టు వివరించారు.

## 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ కోరుతున్నా, ఆర్టికల్ 370 మాదిరిగా జరుగకూడదు

**శ్రీనగర్:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా దీనిపై స్పందించారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ జరుగాలని తాను కోరుతున్నట్లు తెలిపారు. జమ్ముకశ్మీర్ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు మాదిరిగా జరుగకూడదని చెప్పారు. 'ఈ బిల్లు ఇంకా పార్లమెంటు ముందుకు రాలేదు. దానిపై సభలో చర్చ జరుగుతుంది. చర్చ బహిరంగంగా ఉండాలి. 2019లో ఆర్టికల్ 370 రద్దు జరిగినట్లుగా ఇది ఉండకూడదు. ఈ బిల్లును బహిరంగంగా చర్చించాలి' అని మీడియాతో అన్నారు. కాగా, తమ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎంపీలతో ఈ బిల్లు గురించి చర్చించి వారి అభిప్రాయం తెలుసుకుంటామని జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. పార్లమెంట్‌లో ఈ బిల్లుపై ఎలా ఓటు వేయాలో అన్నది వారికి చెబుతామని అన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# నేను ఎక్కడికెళ్లినా శాఖాహారినే..

## జపాన్‌లో షూట్ టైంలో ఏం జరిగిందో చెప్పిన సాయిపల్లవి

ప్రేమమ్, ఫిదా సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది కోలీవుడ్ భామ సాయిపల్లవి తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ భామ శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీలో కూడా ఎంట్రీ ఇచ్చింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సాయిపల్లవి ఓ సినిమా షూటింగ్ సందర్భంగా జపాన్‌లో తనకెదురైన ఓ సంఘటనను అందరితో షేర్ చేసుకుంది. చిట్‌చాట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. జపాన్‌లో ఒక నెలపాటు షూటింగ్ చేశా. అక్కడ శాఖాహారం దొరకలేదు. శాఖాహారంలో కూడా చికెన్ బ్రాత్ వాటర్‌తో వండారా..? అయితే నేను తినను ఫర్వాలేదన్నా.. ఎందుకంటే ఒక జంతువు చంపి తినడంలో వచ్చే ఆరోగ్యం నాకొద్దనిపిస్తుంది. అందుకే నేనెప్పటికీ శాఖాహారినే. నేనెక్కడికెళ్లినా శాఖాహారినే. ఓ జీవి చనిపోతే నేను తట్టుకోలేనంది.

ఇంకో వ్యక్తిని హర్ట్ చేయడం.. పబ్లిక్‌గా ఇబ్బంది పెట్టానంటే నాకు నేను వెళ్లి ఏం అనుకోకండి అని చెప్తా. నాకు ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. నా ఎమోషన్స్ విషయంలో ఎప్పుడూ కాంప్రమైజ్ అవ్వను. రోజూ మెడిటేషన్ చేయకపోతే కొంచెం అన్‌బ్యాలెన్స్ (అసమతుల్యం)గా ఉన్నట్టు అనిపిస్తుందంటూ చెప్పుకొచ్చింది. ఇటీవలే అమరన్‌తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న సాయిపల్లవి ప్రస్తుతం నాగచైతన్యతో తండేల్ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ 2025 ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# గండ్రగొడ్డళ్లతో డాకు మహారాజ్.. బాలకృష్ణ టీం ఫస్ట్ సింగిల్ టైం ఫిక్స్

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 గా వస్తోన్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పటికే మేకర్స్ యూఎస్‌ఏలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న సాయంత్రం 6 గంటల నుంచి ఈవెంట్ జరుగనుంది. కాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను రేపు ఉదయం 10:08 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. హై ఎనర్జిటిక్ మీ ముందుకు రాబోతుందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. బాలకృష్ణ గండ్రగొడ్డుళ్లు పట్టుకొని సమరంలో ఉన్న స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# సినిమా చేద్దామంటే వెట్రిమారన్ ఏమన్నాడో చెప్పిన జయం రవి..!

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో కథను నమ్మి సినిమా చేసే అతికొద్ది మంది దర్శకుల్లో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ఈ స్టార్ దర్శకుడు తెరకెక్కించిన విడుదల పార్టు-2 డిసెంబర్ 20న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఈ టాలెంటెడ్ దర్శకుడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ జయం రవి వెట్రిమారన్, జయం రవి కాంబోలో సినిమా ఉండబోతుందన్న వార్త ఒకటి ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ ఇంటర్వ్యూలో వెట్రిమారన్ సినిమా గురించి చెప్పుకొచ్చాడు జయం రవి. నేను వెట్రిమారన్‌ను కలిసి ఓ సినిమా చేద్దామని అడిగాను. తాను చాలా ప్రాజెక్టులు చేయాల్సి ఉందని చెప్పాడు. ఈ సినిమాలన్నీ పూర్తి చేసిన తర్వాత కొత్త ప్రాజెక్ట్ చేద్దామన్నాడు. ఇప్పుడిక నేను వెట్రిమారన్ స్టోరీ వినబోతున్నానంటూ చెప్పాడు జయం రవి. ఈ చిత్రానికి వెట్రిమారన్ కథనందిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్ గౌతమ్ వాసుదేవన్ దర్శకత్వం వహించే అవకాశాలున్నాయని ఇన్‌సైడ్ టాక్. దీనిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మరి వెట్రిమారన్ జయం రవి కోసం ఎలాంటి కథ రెడీ చేశాడన్నది మాత్రం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.





# పవన్ ఓజీలో జపనీస్, థాయ్ నటులు

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా.. థాయ్‌లాండ్, బ్యాంకాక్‌లో షూటింగ్ లొకేషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ ఆసక్తిక వార్తను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ వారితో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇంతకీ ఈ క్రేజీ యాక్టర్లు ఓజీలో ఎలాంటి పాత్రల్లో కనిపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడీ వార్తతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోతుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుంది. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. మేకర్స్ చాలా కాలం క్రితం లాంచ్ చేసిన ఓజీ .. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.

# ఓటీటీలోకి సత్యదేవ్ 'జీబ్రా'

'జీబ్రా' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన యువ నటుడు సత్యదేవ్ చాలా రోజులకు ఒక మంచి హిట్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించగా.. ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మించారు. నవంబర్ 22న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే థియేటర్ ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను పంచుకుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613